● బైరామల్‌గూడ జంక్షన్ ఫ్లై ఓవర్ ప్రారంభానికి సిద్ధం

వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి పథకం (ఎస్సార్డీపీ)లో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్‌లోని బైరామల్‌గూడ జంక్షన్‌లో నిర్మించిన ఫ్లైఓవర్ ప్రారంభానికి సిద్ధమైంది. 1.87 కిలోమీటర్ల పొడవైన 2వ లెవల్ ఫ్లై ఓవర్‌ను ఈ వారంలో ప్రారంభించనున్నారు. ఇది ఒవైసీ జంక్షన్ నుంచి విజయవాడ (చింతలకుంట వైపు), నాగార్జునసాగర్ (బీఎన్‌రెడ్డినగర్ వైపు) వైపు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి దోహదపడనున్నది. – నమస్తే తెలంగాణ, హైదరాబాద్

ఏపీ ఆధీనంలోనే సాగర్ గేట్లు

- మరమ్మతులు చేసుకుంటాం.. అనుమతివ్వండి
- కేఆర్ఎంబికి ఏపీ సర్కార్ లేఖ
- ఏం చేయాలో తెలియని స్థితిలో బోర్డు
- సాగర్‌ను గాలికి వదిలేసిన తెలంగాణ సర్కారు
- ప్రాజెక్టు స్వాధీనంపై ఇప్పటికీ దృష్టిసారించని వైనం

హైదరాబాద్, ఫిబ్రవరి26 (నమస్తే తెలంగాణ): నాగార్జునసాగర్ డ్యామ్ మెయింటనెన్స్ పనులపై ఏపీ సర్కార్ మళ్లీ కొత్త మెలిక పెట్టింది. తమ వైపు డ్యామ్‌కు సంబంధించి మరమ్మతు పనులు తామే చేసుకుంటామని తేల్చి చెప్పింది. ఇందుకు అనుమతివ్వాలని కోరుతూ కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) చైర్మన్‌కు లేఖ రాసింది. రాష్ట్ర విభజన సమయంలో జరిగిన తాత్కాలిక ఒప్పందం మేరకు నాగార్జునసాగర్ డ్యామ్ నిర్వహణను తెలంగాణ, శ్రీశైలం డ్యామ్ నిర్వహణ, మెయింటనెన్స్‌ను ఏపీ సర్కారు చూడాల్సి ఉన్నది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం గతంలోనే రూ.20 కోట్లతో నాగార్జునసాగర్ డ్యామ్‌లో మరమ్మతులు చేపట్టింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏపీ సర్కార్ అక్రమంగా సాగర్ డ్యామ్ వద్ద సాయుధ బలగాలను మోహరించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో డ్యామ్‌ను తన ఆధీనంలోకి తీసుకున్న కేఆర్ఎంబీ.. ఏమైనా మరమ్మతులు చేయాలంటే తమ అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేఆర్ఎంబీ అనుమతితో మరమ్మతు పనులను పునఃప్రారంభించింది. అయితే దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఏపీ తాజాగా మరో మెలిక పెట్టింది. ఏపీ భూభాగంలో ఉన్న డ్యామ్‌కు మరమ్మతులు, మెయింటెనెన్స్ పనులను తామే చేసుకుంటామని కేఆర్ఎంబీకి లేఖ రాసింది. పదమూడు గేట్లను, కుడికాలువ హెడ్ రెగ్యులేటర్‌ని మార్చి ఒకటి నుంచి ఆపరేట్ చేసేందుకు తమ ఇంజినీర్లను, సహాయక సిబ్బందిని అనుమతించాలని, ఆ మేరకు సీఆర్పీఎఫ్‌కు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేసింది. ఈ డిమాండ్‌తో కంగుతిన్న కేఆర్ఎంబీ అధికారులు త్వరలో త్రిసభ్య కమిటీ సమావేశాన్ని నిర్వహించి, అప్పుడే ఓ నిర్ణయం తీసుకోవాలని యోచిస్తున్నట్టు తెలిసింది.

బాధ్యతలు చేపట్టిన ప్రశాంత్‌జీవన్ పాటిల్

తెలంగాణ రాష్ట్ర సాగునీటిపారుదలశాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమితులైన ప్రశాంత్ జీవన్ పాటిల్ సోమవారం సెక్రటేరియట్‌లో బాధ్యతలను స్వీకరించారు. ఆయనకు ఈఎన్సీ జనరల్ అనిల్‌కుమార్, గజ్వేల్ ఈఎన్సీ హరిరామ్, ఈఎన్సీ (ఓఅండ్ఎం) నాగేందర్‌రావు, డిప్యూటీ ఈఎన్సీ శ్రీనివాస్ తదితరులు పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన ఎర్రమంజిల్‌లోని జలసౌధను సందర్శించారు.

గాలికి వదిలేసిన సర్కారు

నాగార్జునసాగర్ డ్యామ్‌ను స్వాధీనం చేసుకునే అంశాన్ని తెలంగాణ సర్కారు పూర్తిగా గాలికి వదిలేసింది. డ్యామ్ పై ఏపీ సర్కార్ దురాక్రమణకు పాల్పడి మూడు నెలలు గడుస్తున్నా రేవంత్ ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి సారించలేదు. ఏపీ స్వాధీనం చేసుకున్న డ్యామ్ భూభాగాన్ని తిరిగి తెలంగాణకు స్వాధీనం చేయాలన్న డిమాండ్‌ను కేంద్రం ముందు పెట్టడడం లేదు. అందుకు విరుద్ధంగా డ్యామ్‌తోపాటు, పలు ఔట్‌లెట్లను కూడా కేంద్రానికి అప్పగించేందుకు సిద్ధపడింది. తెలంగాణవాదులు, ఇంజినీర్ల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో వెనక్కి తగ్గి ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించేది లేదని స్పష్టం చేసింది. కానీ ఏపీ స్వాధీనం చేసుకున్న కుడికాలువ, గేట్లను తిరిగి స్వాధీనం చేసుకునే దిశగా ఇప్పటివరకు ఎటువంటి చర్యలూ చేపట్టలేదు.

పార్సన్ చేతికి మేడిగడ్డ ఇన్వెస్టిగేషన్

- డైనోసార్ ఏజెన్సీని పక్కనపెట్టిన అధికారులు
- ఎనిమిది బ్లాకుల్లో పిల్లర్లకు ఫౌండేషన్ టెస్టింగ్
- బరాజ్‌లో నీటి తొలగింపు ప్రక్రియ పూర్తి
- ఎల్అండ్‌టీ సంస్థతోనే మరమ్మతు పనులు?

జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ): మేడిగడ్డ బరాజ్ పరిశీలన (ఇన్వెస్టిగేషన్) పనులను అధికారులు పార్సన్ సంస్థకు అప్పగించారు. గతంలో డైనోసార్ ఏజెన్సీకి అప్పగించగా గత రెండు నెలలుగా పనుల్లో పురోగతి కనిపించలేదు. గ్రౌటింగ్‌లో డైనోసార్ సంస్థకు అంతగా పరిజ్ఞానం లేదని గుర్తించిన అధికారులు ఇన్వెస్టిగేషన్ పనులను పార్సన్ సంస్థకు అప్పగించారు. ప్రస్తుతం కుంగిన 7వ బ్లాకుతోపాటు మొత్తం ఎనిమిది బ్లాకులకు టెస్టింగ్ పనులు కొనసాగిస్తున్నారు. ఇటీవల అన్నారం బరాజ్ నుంచి నీటిని పూర్తిగా విడుదల చేయగా మేడిగడ్డ బరాజ్‌లోకి చేరుకున్నాయి. దీంతో మేడిగడ్డ బరాజ్‌లో నిలిచిన నీటిని పూర్తిగా తొలగించి ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు. డౌన్‌స్ట్రీం, సీసీ బ్లాకుల్లో ఏర్పడిన సమస్యలను గుర్తిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర డ్యాం సేఫ్టీ నిపుణులు మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలించి సూచనలు చేయగా ఈ మేరకు పార్సన్ సంస్థ పిల్లర్లకు ఫౌండేషన్ టెస్టింగ్ పనులు చేస్తున్నారు. త్వరలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ బృందం మేడిగడ్డను పరిశీలించనుండగా ఈ లోగా అధికారులు ఫిల్లర్ టెస్టింగ్ పనులను పూర్తి చేయాలని భావిస్తున్నారు.

ఎల్అండ్‌టీతోనే మరమ్మతు పనులు?

మేడిగడ్డ బరాజ్ నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టీతోనే మరమ్మతు పనులు చేయించే దిశగా ప్రభుత్వం సన్నద్ధమవుతున్నట్టు సమాచారం. మరమ్మతు పనులు చేపట్టాలని ఇప్పటికే ఇరిగేషన్‌శాఖ అధికారులు పలుమార్లు లేఖలు రాసినప్పటికీ ఆ సంస్థ స్పందించకపోవడాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణిస్తున్నది. ఒకవేళ ఎల్అండ్‌టీ సంస్థ మరమ్మతు పనులు చేపట్టకపోతే వారికి చెల్లించాల్సిన బకాయిలు, డిపాజిట్లను ఆపి బ్లాక్‌లిస్టులో పెట్టాలని, ఆ సంస్థ పొందిన బిల్లులను రెవెన్యూ రికవరీ యాక్టు ప్రయోగించి వసూలు చేయాలని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేసిన నేపథ్యంలో ఈ దిశగా ఎల్అండ్‌టీ చుట్టూ ఉచ్చు బిగించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నట్టు సమాచారం.

అన్నారంలో సిమెంట్ గ్రౌటింగ్

అన్నారం బరాజ్‌ను ఆదివారం పరిశీలించిన విశాఖపట్టణానికి చెందిన గ్రౌటింగ్ నిపుణుల బృందం బరాజ్‌లో ఏర్పడిన సీపేజ్‌లలో సిమెంట్ గ్రౌటింగ్ చేయాలని సూచించింది. బరాజ్‌లో ఏర్పడిన సీపేజ్‌లకు ఆప్కాన్స్ సంస్థ కెమికల్ గ్రౌటింగ్ చేసినప్పటికీ, మళ్లీ చిన్నచిన్న సీపేజ్‌లు కనిపించాయి. ఈ నేపథ్యంలో బరాజ్‌ను పరిశీలించిన విశాఖ బృందం బృందం సోమవారం తిరిగి వెళ్లిపోయింది. సిమెంట్ గ్రౌటింగ్ యంత్రాలతో రెండు, మూడు రోజుల్లో తిరిగి వచ్చి, సీపేజ్‌లకు సిమెంట్ గ్రౌటింగ్ చేపడతారని అధికారులు తెలిపారు.

'యాదగిరిగుట్ట'కు రెండంతస్థుల భవనం విరాళం

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానానికి హైదరాబాద్‌కు చెందిన భక్తులు సుమారు రూ.3 కోట్ల విలువ చేసే భవనాన్ని విరాళంగా అందజేశారు. చైతన్యపురికి చెందిన టీ శారద, హనుమంతరావు దంపతులు 260 గజాల్లో నిర్మించిన రెండంతస్థుల భవనాన్ని దేవస్థానం పేరిట సోమవారం సరూర్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్, దాతలు శారద, హనుమంతరావు దంపతులకు ఆలయ అనువంశిక ధర్మకర్త బీ నరసింహమూర్తి, ఈవో రామకృష్ణారావు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో దోర్భల భాస్కర్‌శర్మ, ఏఈవో గట్టు శ్రవణ్‌కుమార్, ఆలయ అధికారులు సత్యనారాయణశర్మ, ప్రసాద్ పాల్గొన్నారు. – యాదగిరిగుట్ట

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దమ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండరు ప్రకటన నం. 16

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (మెయింటెనెన్స్), గుంటూరు వారు IREPS పోర్టల్ : www.ireps.gov.in ద్వారా దిగువ ఇ-టెండర్లు కోరుతున్నారు.

1. టెండరు రిఫరెన్స్ నం.: GNTELE-16-2023-24, తేది: 21.02.2024. టెండరు టైటిల్: GNT డివిజన్ : 13 మంది ప్రయాణీకుల సామర్థ్యం గల కొత్త లిఫ్టులతో రైల్ వికాస్ భవన్ (DRM ఆఫీస్)/ గుంటూరులో ప్రస్తుతమున్న లిఫ్టులు (02 నం.లు) రిప్లేస్‌మెంట్. సుమారు విలువ: రూ. 66,16,850.00, బయానా డిపాజిట్: రూ. 1,32,300.00, టెండరు ఫారం ధర (వాపసు చేయబడనిది): రూ. 0/-

ఇ-బిడ్లు ఆన్‌లైన్ దాఖలు కొరకు చివరి తేది మరియు సమయం: 07.03.2024న 15.30 గంటల వరకు.

ఏదేని తదుపరి సమాచారం/సవరణ ఇ-పోర్టల్ : www.ireps.gov.in ద్వారా మాత్రమే ప్రచురించబడుతుంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ M, గుంటూరు

A0238

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

ర్యాడిసన్ బ్లూ హోటల్‌లో డ్రగ్స్‌పార్టీ

- బీజేపీ నేత కుమారుడు సహా నలుగురి అరెస్ట్
- పరారీలో మరో ఆరుగురు

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోని స్టార్ హోటల్‌లో డ్రగ్స్‌తో పార్టీలు చేసుకుంటున్న రాజకీయ, వ్యాపార, సినీ పరిశ్రమతో సంబంధమున్న ముఠాను ఎస్‌వోటీ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో సీపీ అవినాశ్ మహంతి వెల్లడించిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలిలోని ర్యాడిసన్ బ్లూ హోటల్‌లో కొకైన్‌తో డ్రగ్ పార్టీ జరుగుతున్నట్టు సమాచారం అందడంతో పోలీసులు హోటల్‌పై దాడిచేశారు. అప్పటికే ముఠా పరారు కావడంతో పార్టీ నిర్వాహకుడైన మంజీర గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ గజ్జల వివేకానంద ఇంటికి వెళ్లి సోదాలు చేశారు. అక్కడాయనకు పరీక్షలు నిర్వహించగా డ్రగ్స్ వాడినట్టు తేలడంతో అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చిన సమాచారంతో సయ్యద్ అబ్బాస్ అలీ జెఫ్రీ, నిర్భయ్, కేదార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో ఆరుగురి కోసం వేట ప్రారంభించారు. నిందితుల నుంచి కొకైన్ వాడిన కవర్లు, డ్రగ్స్‌కు ఉపయోగించిన పేపర్లు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వివేకానంద బీజేపీ నేత కొడుకు కాగా, కేదార్ అలియాస్ కేదార్‌నాథ్ పలు కంపెనీల్లో డైరెక్టర్‌గా ఉన్నాడు. సినిమా నిర్మాతగానూ వ్యవహరిస్తున్నట్టు సమాచారం. వీరిద్దరి సెల్‌ఫోన్లను విశ్లేషిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. వారు ముందుగానే ఫోన్లలోని డాటాను డిలీట్ చేశారని, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సాయంతో ఆ సమాచారాన్ని రిట్రీవ్ చేస్తున్నట్టు తెలిపారు.

పార్టీలో సినీనటి

ర్యాడిసన్ బ్లూ హోటల్‌లో జరిగిన డ్రగ్ పార్టీలో సినీనటి లిషి గణేశ్ కూడా పాల్గొన్నట్టు నిర్ధారించిన పోలీసులు ఆమె పేరును కూడా ఎఫ్ఐఆర్‌లో చేర్చినట్టు తెలిసింది. పార్టీలో మొత్తం 10 మంది పాల్గొనగా ఇప్పటి వరకు నలుగురిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న వారిలో మరో వ్యక్తిని గుర్తించారు.

వెంకట్రావ్‌పేటలోని సాయి బాలాజీ రైస్ మిల్లులో తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

ఆసిఫాబాద్‌లోనూ ధాన్యం మాయం

- 69,394 ధాన్యం బస్తాలకు రెక్కలు
- వీటి విలువ రూ..5.90 కోట్లు
- సాయిబాలాజీ ఆగ్రో రైస్ మిల్లులో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు
- అందుబాటులోకి రాని యాజమాన్యం
- తాళాలు పగులగొట్టి తనిఖీలు

సిర్పూర్(టీ), ఫిబ్రవరి 26: ఒకవైపు వనపర్తి జిల్లాలో ధాన్యం బస్తాలు మాయమైన వ్యవహారం దుమారం రేపుతుండగానే తాజాగా కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోనూ ఇలాంటి బాగోతమే వెలుగుచూసింది. సిర్పూర్(టీ) మండలం వెంకట్రావ్‌పేట గ్రామంలోని సాయిబాలాజీ ఆగ్రో రైస్‌మిల్లులో 69,394 ధాన్యం బస్తాలు మాయమైనట్టు సోమవారం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గుర్తించారు. వీటి విలువ దాదాపు రూ.5.90 కోట్లు ఉంటుంది. ఈ నెల 22న కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించేందుకు రాగా.. మిల్లు మూసి ఉండటంతో ఆ రోజు వెనుదిరిగారు. మళ్లీ 23న కూడా తనిఖీలకు రాగా.. మిల్లు మూసి ఉండటం, యాజమాన్యం ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో తాత్కాలికంగా సీజ్ చేశారు. సోమవారం మళ్లీ తనిఖీలు నిర్వహించేందుకు అధికారులు రాగా, సదరు రైస్ మిల్లు యాజమాన్యం అందుబాటులోకి రాలేదు. దీంతో రైస్ మిల్లు తాళాలు పగులగొట్టి తనిఖీలు నిర్వహించారు.

69,394 ధాన్యం బస్తాలు మాయం

2022-23 యాసంగి సీజన్‌కు సంబంధించి 37,025 ధాన్యం బస్తాలకుగాను 9,639 మాత్రమే ఉన్నాయని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గుర్తించారు. 2023-24 వానకాలం సీజన్‌కు సంబంధించి 42,131 ధాన్యం బస్తాలకు 122 ధాన్యం బస్తాలు మాత్రమే ఉన్నట్టు తేలింది. రెండు సీజన్‌లకు కలిపి ప్రభుత్వం కేటాయించిన సీఎంఆర్ ధాన్యంలో 69,394 బస్తాల ధాన్యం గోల్‌మాల్ అయినట్టు విజిలెన్స్ అధికారులు గుర్తించారని డీఎం నరసింహ మీడియాకు వెల్లడించారు. మాయమైన ధాన్యం బ్యాగుల విలువ రూ.5.90 కోట్లు ఉంటుంది. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. తనిఖీల్లో కరీంనగర్ విజిలెన్స్ అధికారులు ప్రశాంత్‌రెడ్డి, అనిల్‌కుమార్, దినేశ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శ్రీనివాస్, రాజ్‌కుమార్, సిర్పూర్(టీ) తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యు సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ బీచ్‌లో కొట్టుకుపోయిన ఫ్లోటింగ్ బ్రిడ్జి

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ): విశాఖ ఆర్‌కే బీచ్‌లో పర్యాటకులకు పెను ప్రమాదం తప్పింది. ఆదివారం ఎంతో అట్టహాసంగా ఫ్లోటింగ్ బ్రిడ్జిని రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రారంభించారు. విశాఖకు ఇది మణిహారం అని చెప్పిన మరుసటి రోజే బ్రిడ్జి చివరి భాగం 100 మీటర్లు సముద్రంలో కొట్టుకుపోయింది. ఆ సమయంలో బ్రిడ్జిపై ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ సుమారు రూ.కోటి 60 లక్షల వ్యయంతో జనవరి మొదటి వారంలో పనులు ప్రారంభించి వేగంగా పూర్తి చేసింది.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.

ZONAL OFFICE: 1st Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/2023-24 NOTICE FOR PRIVATE SALE OF GOLD 26/02/2024

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-03-2024 as shown below:

Br.Hyderabad: Ground Floor, Opp:Surabhi Complex, Bank Street, Sultan Bazar, Hyderabad, Telangana-500 001, Ph no.040-23205381
11246400028052,11246400024556,11246400024457,11246400020604,11246400022113,11246400019689,11246400013245,11246400013229,11246400016057,11246400018509,11246400014870,11246400024960,11246400012387,11246400018459,11246400027864,11246400010167.

Br. Hyderabad/Vanasthalipuram: Plot No.4, Vanasthali Hills, Near Panama Godown, Bhashyam School, Vanasthalipuram- 500 070, Ph no. 9160414430 :-19436400047119,19436400047325,19436400049412,19436400051251,19436400040429,19436400046038,19436400047630,19436400047473,19436400050089,19436500008953,19436500009134,19436500009167,19436500009555,19436500009456.

Br. Khammam: H.No:16-13-295, Ground Floor, Opposite Rest-INN Hotel, Bypass Road, Khammam- 507002, Ph No. 08742228800 :-
23036400044506,23036400031115,23036400034754,23036400034770,23036400034416,23036400031214,23036400034523,23036400031354,23036400029150,23036400028301,23036400031503,23036400017411,23036400021629,23036400028657,23036400020779,23036400031776,23036400031768,23036400031792,16726400033710,23036400031883,23036400032212,23036400032204,23036400032683,23036400039084,23036400032691,23036400032717,23036400032725,23036400032675,23036400038359,23036400040355,23036400021363,23036400032733,23036400025257,23036400025844,23036400015910,23036400025240,23036400018609,23036400019110.

Br. Karim Nagar: H.No:8-6-51, Kothirampur Chorasta, X- Road, Opp. NEXA Showroom, Hyderabad Road, Karimnagar- 505 001 :-23086400003390,23086400008456,23086400005817,23086400004570,23086400008217,23086400008738.

Br. L.B.Nagar: Plot No. 142/A, Sbh Colony, Venture 2, Near L B Nagar Ring Road, Lb Nagar, Rangareddi, Telangana- 500 074, Ph no. 04024037333:- 16726400023893,16726400028876.

Br. ECIL cross Roads: Maark Arcade, Mahesh Nagar, ECIL Cross Road, Kapra, Medchal Malkajgiri- 500 062, Ph no.040-27121527:-
16026500007387,16026400052111,16026500008526,16026400051980,16026400045925,16026400052129,16026400061377,16026400062672,16026400061443,16026400062680,16026400061393,16026400064199,16026400061427,16026400062664,16026400061385,16026500007957,16026400061369,16026500008005,16026400059009,16026500007494,16026400062276,16026500008856,16026400050958,16026500009862,16026400057193,16026500008112,16026400048127,16026500009193,16026400050396,16026400052194,16026400053499,16026500008054,16026500007692,16026500010027,16026400044779,16026400056716,16026400058613,16026400053424,16026500007874,16026400053432,16026500007882,16026400053465,16026500007502,16026400053440,16026500008153,16026500007866,16026400051196,16026400051535,16026400051998,16026400058878,16026400055577,16026500008393,16026400059272,16026500008419.

Br. Malkajgiri: H.No.1/29/1/2/1A, 6, Sanjay Nagar Colony, Malkajgiri, Medchal Malkajgiri, Hyderabad,- 500 047, Ph no.0 40-27050638:-
16676400034921,16676400037734,16676400037536,16676400037916,16676400035514,16676400034228,16676400037486,16676100130110,16676400037346,16676400036512,16676400037254,16676500001226,16676400036884.

Br. Secunderabad: Shop No. 7, Ground Floor, Legend Crystal Building, Penderghast Road, Near Paradise Circle, Secunderabad, Hyderabad- 500 003, Ph no. 040-27890256 :-13956400008528,13956400017925,13956400016133,13956400016786,13956400013122,13956400017933,13956400016307,13956400016851,13956400013130,13956400013650,13956400018378,13956400015473,13956400016000,13956400015770,13956400018535,13956400014997,13956400013197,13956400015788,13956400019764,13956400014708,13956400018998,13956400015523,13956400019855,13956400018592,13956400013270,13956400015804,13956400019871,13956400017875,13956400013320,13956400016372,13956400016414,13956400018857,13956400013635,13956400018410,13956400016679,13956400014971,13956400014872,13956400015994,13956400016687,13956400013916,13956400016166,13956400016109,13956400015689,13956500004443,13956500004500,13956500004625,13956500004724,13956500004781,13956500004526,13956500004641,13956500004740,13956500004799,13956500004823,13956500006224,13956500006885.

Br. Serilingampally: Vijaya Hospital Building, Madeenaguda, Serilingampally, Rangareddy- 500 049, Ph no.0 40-23044355 :-
16886500018126,16886400076778,16886400075119,16886400075507,16886500018134,16886400052142,16886400079699,16886400064352,16886500018191,16886400074856,16886500018431,16886500018506,16886500018183,16886400063271,16886400075390,16886400075580,16886400075598,16886500018555,16886400039909,16886500017243,16886400075531,16886500018589,16886500017839,16886500017375,16886400075556,16886400064519,16886500018563,16886500017664,16886400052688,16886500017847,16886400061341,16886500017698.

Br. Uppal Kalan: Main Road, Uppal, Hyderabad, Medchal Malkajgiri, Telangana- 500 039, Ph no.040-27203599 :-
15836100289875,15836100290550,15836100296011,15836100296235,15836100290972,15836100291509,15836100297209,15836100297381,15836100291996,15836400039996,15836400037974,15836400038766,15836400038733,15836400038964,15836400039418,15836400039400,15836400039392,15836400039582,15836400039590,15836400039616,15836400040051,15836400040077,15836400039871,15836400039764,15836400040036,15836400040085,15836400039889,15836400039772,15836400039483,15836400040093,15836400040069,15836400039863,15836400032108,15836400033569,15836400039681,15836400040259,15836400031456,15836400032207,15836400023750,15836400040184,15836400031464,15836400039103,15836400023859,15836400040200,15836400038121,15836400039244,15836400039962,15836400040226,15836400038113,15836400039301,15836400040143,15836400037289,15836400038444,15836400039319,15836400040176,15836400040358,15836400033247,15836400028858,15836400040218,15836400040366,15836400038493,15836400025797,15836400040242,15836400040549,15836400034682,15836600002240,15836600002307,15836500005905,15836500005830,15836500006234,15836500005343,15836500005491,15836500005772,15836500005798,15836500005897,15836500005863,15836500005871,15836500006036,15836500006101,15836100294131,15836100292473,15836100292317,15836100299338,15836100300110,15836400044053,15836400035853,15836400038675,15836100300318.

Br. Warangal: 11-25-131, SSS Plaza, Mg Road, Warangal, Warangal Urban, Telangana- 506 002, Ph no. 0870 2500159 :-
17566400034451,17566400037660,17566400038239,17566400039948,17566400040144,17566400040656,17566400040946,17566400041175,17566400042116,17566400042355,17566400043577,17566400043585,17566400043700,17566400043718,17566400045564,17566400045572,17566400045705,17566400045952,17566400046422,17566400046711,17566400046729,17566400046737,17566400046810,17566400046851,17566400046943,17566400046968,17566400047032,17566400047040,17566400047057,17566400047354,17566400047818,17566400047909,17566400047917,17566400048519,17566400048923,17566400048931,17566400050259,17566400052693,17566400052933.

Br. Hyderabad/Lakadi Ka Pul: Maruthi Plaza, Building No 6-2-981, Beside Shahdan College, Khairatabad, Lakdi Ka Pul, Hyderabad, Telangana, 500 004, Ph no. 040-23322966 :- 13326400001123,13326100094501,13326100095086,13326400002311,13326400004150,13326400001750,13326400001628,13326400001925,13326400001396,13326400001446,13326100093941.

Br. Hyderabad/ Punjagutta: 6-3-456/C1 & C2, Ground Floor, MGR Estates, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad, Telangana- 500 082, Ph no. 040 23357575 :-
14736400024298,14736400031533,14736400027770,14736400028943,14736500007375,14736500009785,14736400027762,14736400030006,14736400030618,14736400033349,14736400027747,14736400020197,14736400030683,14736400033331,14736400027754,14736400020171,14736400032382,14736400033323,14736400026426,14736400031731,14736500007342,14736400034735,14736400028851,14736400030212,14736400030121,14736500007425,14736400028992,14736500007136,14736400027341,14736100157729,14736400029024,14736100166035,14736400035690,14736400026657,14736400029073,14736400023860,14736500007532,14736400034578,14736400029065,14736400030527,14736400027713,14736400033430,14736400029792,14736500007557,14736400027721,14736400028075,14736400028489,14736500009710,14736400028869,14736500007581,14736400028497,14736400032689,14736500007870,14736100166001,14736100166316.

Br. Hyderabad/Madhapur: Arunodaya Colony, Near Image Gardens, Madhapur P O, Rangareddy- 500 081, Ph no.0 40-23115250:-
15556400023044,15556400017889,15556100281173,15556400022103,15556400019604,15556400023523,15556400026617,15556400022962,15556400023689,15556400016253,15556100281561,15556400022962,15556400016196,15556100280902,15556400023028,15556400016972,15556100279888,15556400023200,15556400026799,15556400022723,15556400017897,15556400023804,15556400015842, 15556400027409,15556400026716,15556400016279,15556400023515,15556400023796,15556400016188,15556400027482,15556400023424,15556400022442.

Br.Hyderabad/Banjara Hills: 8-2-293/82/564/A-43, Ground Floor, Prasanthi Towers, Road No.92, Jubilee Hills, Hyderabad, Telangana- 500096, Ph no. 040-41923022:- 1843640009102.

Br. Kukatpally: Ground Floor , G V Arcade, 269 MIG, Road No 3, 50 Ft Road, KPHB Colony, Kukatpally, Ranga Reddy District-500072, Ph no. 040-23053075 :- 15696400023766,15696500005937,15696300236799,15696400024624,15696100552080,15696400024244,15696300236823,15696400026868,15696400024954,15696400024418,15696400022503,15696400026686,15696400024947,15696100620119,15696400024772,15696400026884,15696400024574,15696300236773,15696400026298,15696100616364,15696400022149,15696300262100,15696400026330,15696400026496,15696400021257,15696300248778,15696400022024,15696100616240,15696300273743,15696400021349,15696400020333,15696400025738,15696300273735,15696400022016,15696100619863,15696500005945,15696300236807,15696400024616,15696400024301.

Br. Ramachandrapuram: D.No. 25-35/1/G,Plot No 14 &15 ,NH-9, Opp. Mandal Office, Ramachandra Reddy Nagar, Ramachandrapuram, Hyderabad, Sanga Reddy District,Telangana, Medak, Telangana-502 032, Ph no. 08455281145 :-
16056400057380,16056400049049,16056400057406,16056400077537,16056400068296,16056400059931,16056400066324,16056400077131,16056400063958,16056400067801,16056400067751,16056400067785,16056400077388,16056400067769,16056400078279.

Br. Hanamkonda : No: 2-6-1045/1/B, KLN Reddy Colony Hanamkonda, Main Road, Warangal, Telangana, Warangal, Telangana, 506001 Ph : 7774055586:-23426400002622,23426400001566,23426400002317,23426400000899.

Br. Mahabubnagar : H No.10-5-87/2A, Plot No, 4 & 13, Srinivas Colony, Yenugonda Street, Mahabubnagar, Telangana - 509001:-
23986400000264, 23986400000561, 23986400000785.

Br. Suryapet: SRK Estate, Near Sri Chaitanya School, Along Bypass Road, 60 feet road, Vidyanagar, Suryapet, Telangana- 508213:-
23636400006999,23636400003335,23636400007831,23636400006304,23636400006296.

Bangalore 26-02-2024 Vice President & Zonal Head